క్లుప్తంగా

జాజీ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ కంపెనీకి ఇన్నోవేషన్ అవార్డు


వీరశివరామబ్రహ్మం

ఒంగోలు సిటీ: ఒంగోలుకు చెందిన జాజీ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్‌కు ప్రతిష్టాత్మక బీపీసీఎల్ ఇన్నోవేషన్ అవార్డు లభించింది. సాంకేతిక ఆవిష్కరణలో జాజిటెక్ నూతన ఆవిష్కరణలకు గుర్తింపుగా పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ టిఫిక్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కకోద్కర్ అవార్డు అందజేశారు. ప్రతిష్టాత్మక అవార్డుకు 200 అప్లికేషన్లు రాగా.. ఐఐటీ ముంబై, భారత్ పెట్రోలియం జాజీ టెక్నాలజీస్‌ని ఎంపిక చేశారు. కెమికల్ ఇంజినీర్ అయిన కొండపి వీరశివరామబ్రహ్మం 2013లో జాజీ టెక్నాలజీస్‌ను ప్రారంభించారు. ఒంగోలు కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ కంపెనీ ప్రతిష్టాత్మకమైన అవార్డు గెలుచుకోవడం ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధించింది. తయారీ పరిశ్రమలో వినూత్న పరిష్కారాలను రూపొందించడంలో బాధ్యతను ఈ అవార్డు మరింత పెంచిందని కంపెనీ సీఈఓ కొండపి వీరశివరామబ్రహ్మం తెలిపారు. సోమవారం మీడియాకు ఆ వివరాలు వెల్లడించారు. జాజీటెక్ విజయానికి ప్రధాన కారణం దాని ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తి, ఇన్నోవేటివ్ ఇన్‌సిస్ సూట్ అని తెలిపారు. ఇన్‌సిస్ సూట్ డిజిటల్ కార్యకలాపాల నిర్వహణ, డిజిటల్ ప్రయోగశాలకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఇన్‌సిస్ సూట్ ఇప్పటికే 9 దేశాల్లో 75 సైట్‌లలో వాడుతున్నారన్నారు. ఎన్‌టీపీసీ, ఇండియన్ ఆయిల్, నయారా రిఫైనరీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఆదిత్య బిర్లా గ్రూపు, ఎస్సార్ ఆయిల్ (యూకే), సౌదీ అరామిక్ కంపెనీల్లో వినియోగిస్తున్నారన్నారు. ఒంగోలు టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌నకు కేంద్రంగా ఆవిర్భవిస్తున్నందున జాజీ టెక్ విజయం తర్వాతి తరం ఆవిష్కర్తలకు, స్థానిక ప్రతిభావంతుల సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు ప్రేరణగా ఉండనుందని సీఈఓ తెలిపారు.

వైఎస్సార్ మేనిఫెస్టోతో మహిళల ఆర్థికాభివృద్ధి

కొత్తపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన వైఎస్సార్ సీపీ ఎన్నికల మేనిఫెస్టోతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆ పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. సోమవారం పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లుగా అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్ కోసం సిద్ధం అనే రసీదులు కూడా ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో మంది పేదలు ఆర్థికంగా ఎదిగారన్నారు. ప్రతి పథకం పేదవాడు అభివృద్ధి చెందేందుకే అమలు చేయడం మనం చూస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం పథకాలు అమలు చేయకుండా ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో కంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో రెట్లు మేలు జరిగిన విషయాన్ని మర్చిపోవదన్నారు. మళ్లీ ఈ పథకాలన్నీ అమలు కావాలంటే ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు గాలి స్వరూప, మేడికొండ సునీత, కొత్తపట్నం గ్రామ యూత్ అధ్యక్షుడు ద్వారం నాగరాజు, తంబి కాంతారావు, కోడూరి శ్రీను, తంబి సురేష్, రామలింగారెడ్డి, తంబి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మేరుగు నాగార్జునకు భారీగా మద్దతు

- చీమకుర్తి మండలంలో వైఎస్సార్ సీపీలోకి కొనసాగుతున్న చేరికలు
- పలు గ్రామాల నుంచి చేరిన 40 కుటుంబాలు


బూసరపల్లిలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జునకు రోజురోజుకూ ప్రజల నుంచి మద్దతు పెరుగుతోంది. ఆయన సమక్షంలో ప్రతిరోజూ భారీగా టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో ప్రజలు చేరుతున్నారు. తాజాగా సోమవారం బూసరపల్లి గ్రామ టీడీపీ నాయకులు మేళం రవిబాబు, మేళం వెంకటరావు, మందల రమణయ్య, బ్రహ్మనాయుడు, రాకింది వేణుగోపాలరావు, మేళం కోటమ్మ, కొండలు వేమ, పుల్లగూర అంజయ్య, రాకింది రోశమ్మ, మేళం చిన్న కోటమ్మ, 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. కత్తి రమణారెడ్డి ఆధ్వర్యంలో చేరిన వీరందరికీ మేరుగు నాగార్జున వైఎసోస్సర్ సీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా చినరావిపాడు గ్రామంలో టీడీపీ గ్రామ మాజీ అధ్యక్షుడు గంగినేని శంకరరావు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, గడిపార్తి రాంబాబు, మరో 3 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. దాసరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేరగా, మంత్రి మేరుగు నాగార్జున పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

పాటిమీదపాలెంలో 25 కుటుంబాలు చేరిక...

గ్రామానికి చెందిన మల్లవరపు రాణమ్మ, సుందరబాబు, డేవిడ్‌రాజు, వెంకటరావు, బిరుదుల సునీలు, బిరుదుల జోనషోన్, బిరుదుల బాలకోటయ్య, బిరుదుల ఏసుదాసు, బండి వేణు, బండి ఆశిష్, బిరుదుల సాగర్, బిరుదుల ఏసేబు, ఆవులూరి ఇస్సాకు, ఆవులూరి మరియమ్మ, మరియదాసు, బిరుదుల రూబేను, బిరుదుల రాజా, గండి కోటేసు, బిరుదుల నాగరాజు, యోహాను, తప్పెట నాగరాజు, తప్పెట చిన్న నాగరాజు, మల్లవర రత్నాకర్, సుబ్బయ్య, యోహాను కుటుంబాలు 25 సోమవారం టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. క్రిష్టపాటి శేఖరరెడ్డి ఆధ్వర్యంలో చేరగా, మంత్రి మేరుగు నాగార్జున, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ వారికి పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు.


చిన్నరావిపాడులో...


పాటిమీదపాలెంలో...

బాలినేనికి జైకొట్టిన త్రైత సిద్ధాంత భక్తులు


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి త్రైత సిద్ధాంత భక్తులు సోమవారం జైకొట్టారు. స్థానిక రాంనగర్‌లో జరిగిన బాలినేని రోడ్ షోలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీస్సులతో రూపొందిన త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను బాలినేని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత భక్తులు పలువురు మాట్లాడుతూ తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరిచి తయారుచేసిన గొప్ప కాలసూచికగా పేర్కొన్నారు. బాలినేని మంచితనానికి మెచ్చి తాము 100 మందికిపైగా భక్తులం వైఎస్సార్ సీపీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం -ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక నగర అధ్యక్షుడు ఎం.సుబ్బారావు, సురేష్, రవీంద్ర, ప్రసన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే ప్రజారోగ్యం


ఒంగోలు 22వ డివిజన్ ఈమనిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని శ్రీకావ్య

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- మామిడిపాలెం చెరువు కట్టపై బాలినేని శ్రీకావ్య ఎన్నికల ప్రచారం

ఒంగోలు అర్బన్: ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు శ్రీకావ్య కోరారు. సోమవారం ఉదయం స్థానిక 32వ డివిజన్‌లోని మామిడిపాలెం ఎస్ఎస్ ట్యాంకు కట్టపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాకర్స్‌తో మమేకమవుతూ ప్రభుత్వ పథకాలు, బాలినేని ఒంగోలు నియోజకవర్గంలో పేదలకు చేసిన మేలును వివరించారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేశారని చెప్పారు. పూర్తి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు కోసూరి శేఖర్, కార్పొరేటర్ టి.కృష్ణలత, కోసూరి రాధ, రాహుల్, సుధీర్, వెంకటేష్, గోపాలకృష్ణ, తోటపల్లి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

22వ డివిజన్‌లో...

ఒంగోలు 22వ డివిజన్ ఈమనిపాలెంలోనూ బాలినేని శ్రీకావ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కరపత్రాలు అందించారు. ఐదేళ్లుగా అమలు జరిగినవన్నీ మళ్లీ కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని, అందుకోసం ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు


48వ డివిజన్ సత్యనారాయణపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బాలినేని శచీదేవి

- ఒంగోలు 48, 18 డివిజన్లలో బాలినేని శచీదేవి ఎన్నికల ప్రచారం

ఒంగోలు సెంట్రల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి అన్నారు. స్థానిక 48వ డివిజన్‌లో సోమవారం మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమం నిర్వహించారు. బాలినేని సమీప బంధువులు గౌతమి, భాష్యం, రమణి, మాధవి, రమణమ్మ, కౌసల్య, ప్రసన్న, వెంకటరత్నం, ఝాన్సీ తదితరులతో కలిసి డివిజన్‌లోని 60 అడుగుల రోడ్డు, దిబ్బలరోడ్డు, వెంకటరమణ వైద్యశాల పక్క వీధి, అయ్యన్న వీధి, ఎన్‌జీఓ కాలనీ, చంద్రయ్యనగర్‌లో ప్రతి ఇంటికి వెళ్లి మన ఒంగోలు–మన వాసన్న కరపత్రాలు అందించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందించడంలో సీఎం వైఎస్ జగనన్న, బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన కృషిని వివరించారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ఇలాగే ప్రతి ఒక్కరికీ చేరాలంటే జగనన్న ప్రభుత్వాన్ని కొనసాగించటానికి ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జిలు శేషిరెడ్డి, కో ఆర్డినేటర్ నరేంద్రరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వీరభద్రరావు (వీరు), ఉన్నం జనార్దన్, మాధవ, హనుమా, నాగరాజు, బాదులు, వెంకటేష్, రాము, మధు, నాగేశ్వరరావు, సుధాకర్, రాఘవయ్య, జాజా శ్రీను, గురువారెడ్డి, స్టీఫెన్, జానీ, చిరంజీవి, కొప్పోలు వెంకటేశ్వర్లు, జ్యోతి, మాధవి, మల్లేశ్వరి, ఉషా, శేషమ్మ, అంజమ్మ, రమణమ్మ, మాధవి, శ్రీదేవి, విజయలక్ష్మి వాకా బ్రహ్మారెడ్డి, డేవిడ్, రామకృష్ణారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో...

ఒంగోలు సబర్బన్: నిరుపేదలకు 24 గంటల పాటు వైద్య సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని బాలినేని శచీదేవి అన్నారు. నగరంలోని 18వ డివిజన్ చెరువుకొమ్ముపాలెంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కృష్ణారెడ్డి ఇంటి వద్ద నుంచి ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఆపరేషన్ థియేటర్, డెలివరీ రూమ్, వివిధ రకాలైన రక్త పరీక్షలు చేసేందుకు కంప్యూటరీకరణ చేసిన ల్యాబ్‌లను గ్రామ స్థాయిలోని హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేశారన్నారు. పూర్తి స్థాయి ఆధునిక టెక్నాలజీలతో కూడిన స్కానింగ్, ఈసీజీ, ఎంఆర్ఐ స్కానింగ్‌లను అర్బన్ హెల్త్ సెంటర్‌లలో ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో శచీదేవితో పాటు నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే దళితుల అభివృద్ధి

- దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వెంగళరావు


ప్రచారం నిర్వహిస్తున్న చప్పిడి వెంగళరావు, తదితరులు

ఒంగోలు: దళిత, గిరిజనలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక దళిత, గిరిజన వాడల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు దళిత గిరిజనులకు జగనన్న అందించిన పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు.

అమలు సాధ్యం కాని హామీలతో టీడీపీ మనముందుకు వచ్చిందని, వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పత్రా బంగారం, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొమ్ము శామ్యూల్, మాల యువసేన జిల్లా అధ్యక్షుడు సురేష్, వైఎస్సార్ సీపీ నాయకుడు చిన్నా, మాదిగ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్కెపోగు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒంగోలు రానున్న ద్రోణంరాజు రవికుమార్

ఒంగోలు: బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు ద్రోణంరాజు రవికుమార్ శనివారం ఒంగోలు రానున్నట్లు ఆంధ్రకేసరి సేవా సంఘ నాయకుడు ఉప్పుగుండూరి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసి లాయరుపేట, కొత్తపేటలో ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్ సీపీతోనే దళితుల ఆత్మ గౌరవం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్

- టీడీపీ హయాంలో దళితులపై హత్యలు
- ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు బొమ్మి ఇజ్రాయిల్

నాగులుప్పలపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే దళితులకు ఆత్మగౌరవం దక్కిందని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు బొమ్మి ఇజ్రాయిల్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు దళితవాడలో ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో దళితులంతా సంక్షేమ పథకాలు అందుకుని సుసంపన్నంగా ఉన్నారని తెలిపారు. విద్య, వైద్యం విషయంలో దళితులు మోయలేని భారాన్ని గుర్తించి అనేక పథకాలను దళితులకు సీఎం అందించారని తెలిపారు. చంద్రబాబు పాలనలో అన్నీ మోసాలే తప్ప దళితులకు చేసిందేమీ లేదన్నారు. పైగా, అనేకమంది దళితులు హత్యకు గురయ్యారన్నారు. ప్రస్తుతం మళ్లీ కల్లబొల్లి మాటలతో మన ముందుకు వస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను దళితులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దళితులంతా సంతనూతలపాడు ఎమ్మెల్యేగా మేరుగు నాగార్జునని, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ని వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని బొమ్మి ఇజ్రాయిల్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వాసు పంతులు, మాదాసు రాంబాబు, విజయ్ కుమార్, వజ్రంబాబు శాంసన్ ప్రవీణ్ దేవరాజు, రమేష్‌బాబు నాగరాజు, కోటేశ్వరరావు, పౌలు, ఎతలమ్మ, మరియమ్మ, నాగు, అంజిబాబు పాల్గొన్నారు.

మోసాల చంద్రబాబుకు చరమగీతం పాడదాం

- వైఎస్ జగన్ పాలనలోనే దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి
- వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌రాజు


మాట్లాడుతున్న బందెల కిరణ్‌రాజు, తదితరులు

ఒంగోలు:

మోసాల చంద్రబాబుకు చరమగీతం పాడదామని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజు దివ్యాంగులకు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు పాలన అంటేనే దివ్యాంగులు వణికిపోయే పరిస్థితి ఉందన్నారు. చంద్రబాబు పాలనలో పెన్షన్ పొందాలంటే పెన్షన్ కేంద్రాల వద్ద ఒకటో తేదీ మొదలు పదో తేదీ వరకు పడిగాపులు పడాల్సి వచ్చేదన్నారు. కానీ, నేడు జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు ఒకటో తేదీ ఉదయం 5 గంటలకే ఇంటివద్దకు వచ్చి పింఛన్ అందిస్తుంటే పొందే అనుభూతి వర్ణించలేనిదన్నారు. నేడు దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తామంటూ చంద్రబాబు చెబుతున్న మాటలు కేవలం ఎన్నికలయ్యేంత వరకేనని, అవి నమ్మితే నడి సముద్రంలో మునిగినట్లేనని అన్నారు. కానీ, జగనన్న చెప్పిందే చేస్తాడని.. చేయగలిగిందే చెబుతాడని, ఈ విషయాన్ని దివ్యాంగులంతా గమనించాలని కోరారు. చంద్రబాబు హయాంలో ఒక పెన్షన్ పొందాలంటే ఎన్ని అడ్డంకులు ఉండేవో తెలుసుకోవాలని, చివరకు ప్రతి పథకానికి నిబంధనలు జోడించి పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయాలనేదే చంద్రబాబు ప్లాన్ అని అన్నారు. నేడు జగనన్న ప్రభుత్వంలో 496 మంది దివ్యాంగులు రూ.1.50 లక్షల చొప్పున పెళ్లికానుక అందుకున్నారని తెలిపారు. 12,600 మంది ఇళ్ల పట్టాలు, 18 వేల మంది జగనన్న విద్యాకానుక అందుకున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఒక్క గజం స్థలం కూడా పొందలేకపోయామన్నారు. ఎస్సీ, ఎస్టీల మాదిరే దివ్యాంగుల కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని, పెన్షన్‌ను రూ.10 వేలు చేస్తామని, రూ.15 వేలు ఇచ్చినా తక్కువేనన్న పవన్ కళ్యాణ్.. 2014 ఎన్నికల అనంతరం ఎందుకు నోరు విప్పలేదన్నారు. దివ్యాంగులకు ఎమ్మెల్సీ కూడా ఇస్తామన్న పవన్ కళ్యాణ్.. తన మాటలను ఎప్పుడో విస్మరించారన్నారు. ఇప్పుడు కూడా ఎన్నికలు ముగియగానే వారి మేనిఫెస్టో చెత్తబుట్టలోకి పోతుందని, అందువలన ఎవరూ టీడీపీ కూటమి మాటలు నమ్మవద్దని కిరణ్‌రాజు కోరారు. విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన చట్టాన్ని డిజైన్ చేసి రాష్ట్రానికి 2016లోనే పంపినా చంద్రబాబు ప్రభుత్వం విస్మరించిందని, కానీ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి దానిని చట్టరూపంగా చేయడమే కాకుండా కమిషన్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా అందులో సెక్షన్ 92 ద్వారా దివ్యాంగులకు ఆత్మగౌరవాన్ని కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ కొమ్మిరెడ్డి శివారెడ్డి, రాష్ట్ర నాయకులు ఎల్లా శివకృష్ణారెడ్డి, కొండరాజు రమణయ్య, సులోచన, అనంత తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తరఫున డబ్బులు పంచిన వైద్య ఉద్యోగిని.?


వైద్యశాలలో తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

ఒంగోలు టౌన్: జిల్లా వైద్యారోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని నగరంలోని ఒక ప్రైవేటు నర్సింగ్ హోంలో టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓట్లు కొనుగోలు చేస్తున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు సోమవారం ఫిర్యాదు అందింది. వారు వెంటనే ఆస్పత్రికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అయితే, అధికారులు వచ్చిన సంగతి సిబ్బంది ద్వారా తెలుసుకున్న సదరు ఉద్యోగి వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయారు. అధికారులు అన్ని గదులు పరిశీలించినప్పటికీ ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. ఆస్పత్రి ఆవరణలో అనుమానాస్పదంగా కనిపించిన పలువురు మహిళల బ్యాగులను కూడా అధికారులు తనిఖీ చేశారు. ఇది జరుగుతుండగా ముగ్గురు ముస్లిం మహిళలు అక్కడికి చేరుకున్నారు. ఆస్పత్రి బయట కాపలా ఉన్న కొందరు సిబ్బంది వారిని లోపలకు వెళ్లకుండా బయట నుంచే పంపించేశారు. ఈలోపు మరి కొందరు మహిళలు కూడా ఆటోల్లో ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. లోపల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఉండటాన్ని గమనించి పక్కనే ఉన్న దుకాణాల వద్ద పడిగాపులు కాశారు. ఈ వ్యవహారం బయటకు తెలిసి నగరంలో సంచలనం సృష్టించింది. ఆస్పత్రులు కూడా టీడీపీ ఓట్ల కొనుగోలు కేంద్రాలుగా మారడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.